# కలి కల

రోజులాగే తెల్లవారుజామున నాల్గున్నర లేచి కాల కృత్యాలు ముగించుకొని నడక మొదలు పెట్టి మా కాలని మెయిన్ గేటు వద్దకు చేరుకొంటు గేటు వద్ద వున్న గుంపును చూసి ఇంతమంది ఈ టైం లో అనుకుంటున్నా వాళ్ళు నా వైపే చూపుతూ “ అదిగో వాడె చంపండి , నరకండి” అంటూ నా వైపుకు వస్తూన్నారు.

అప్పుడు చూశాను వాళ్ళ చేతుల్లోని కత్తులు, గొడ్డళ్ళు, వీళ్లందరినీ బాగా చూసినట్లే వుందే అనుకుంటూ వెనక్కి తిరిగి వివేకానందుని విగ్రహం వైపుకు పరుగు తీశాను. వెనుక గుంపు నుండి మాటలు వినపడుతున్నాయి.

"4 నెల్లకు రిటైర్ ఆయ్యే ముసిలోడు ఏంత దూరం పోతాడు"

వాళ్ళు అన్నట్లే విగ్రహం వద్ద బోర్ల పడ్డాను గుంపు చుట్టూ చేరి నన్ను వెల్లకిలా తిప్పి వంగి చూస్తున్నారు.

అప్పుడు వాళ్ళని గుర్తు పట్టాను. నా కుడి చేతి ప్రక్క ప్రభుత్వ ఉద్యోగులు, ఏడమ చేతి ప్రక్క ఎలక్షన్లో ఓడిపోయిన అభ్యర్తి, ఆతని మనుషులు, కాళ్ళ నుండి నడుము వరకూ మా కాలేజీ లో చదివిన పిల్లలు.

"వీన్ని చంపే ముందు ఏందుకు చంపుతున్నమో అందరూ చెప్పండి" అంది రాజకీయం.

"వీడు ప్రతిదానికి రూల్స్ మాట్లాడి మా కెవ్వరు చిల్లర ఈకుండా అడ్డుపడుతున్నాడు, వీన్ని ఏస్తే మిగతా వాళ్ళకు బుద్ది వస్తూంది ." అంది ఉద్యోగం.

ఆ మాటలు నాకు తృప్తిని సంతోషాన్ని కలిగించాయి.

"మా కులం వాడైవుండి వేరే కులం వానికి మద్దతు ఇచ్చి నేను ఓడిపోడానికి కారణం వీడే" అంది రాజకీయం.

నేను కులాన్ని కాదురా మంచిని చూశా, నీ ఏడుపు ఆనందంగా వుందిరా అనుకున్నాను.

"ఎప్పుడు చదువు, చదువూ అని పరిక్షలలో సాయం చేయకుండా మేమంతా ఫెయిల్ అవడానికి ఇతనే కారణం" అంది భవిషత్తు.

వళ్ళంతా చెప్పరాని, సహించలేని భాధ ఆవహించింది. చావడం మేలని ప్రశాంతంగా కళ్ళు మూసుకున్నాను.

Yammanuru  Prabhakara Reddy

20-04-2017